Focus NewsTab 1st_Focus NewsTab 1st.qxd 5/22/2025 6:49 AM Page 1

www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
గురువారం 22, మే 2025
పేజీలు: 04



# పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు


## పాత, కొత్త అనే బేధాలు లేవు..

## కాంగ్రెస్ పార్టీనే ఓ పెద్ద కుటుంబం

- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

నూట నలభై సంవత్సరాల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీది ఒకే కుటుంబమని ఆలాంటి కాంగ్రెస్ పార్టీ నీడన ఉండే ప్రతి కాంగ్రెస్ వాది పార్టీ బలోపేతం కోసం సైనికునిల పనిచేయాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి లో నిర్వహించిన వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో కొంతమంది ప్రతిపక్ష నాయకులు శిఖండి రాజకీయాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో కుటుంబ తగాదాలు ఉన్నాయంటూ నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నారని వారందరికీ ఈ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశమే చెంపపెట్టు కావాలని ఆయన పేర్కొన్నారు. మిగతా 2లో..




# మతి భ్రమించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

- అభివృద్ధి పేరిట అవినీతికి పాల్పడిన ఎర్రబెల్లి
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పానుగోటి సోమేశ్వరరావు, బిల్లా సుధీర్ రెడ్డి

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-మే 21:

ప్రజాసేవ కోసం పాలకుర్తికి వచ్చిన ఝాన్సీ రెడ్డిని విమర్శించే అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర రావు,బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యా నాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్‌లతో కలిసి వారు మాట్లాడారు. ఎర్రబెల్లి రాజకీయ ప్రస్థానం మొత్తం మిగతా 2లో..

# అధునాతన సౌకర్యాలతో తొర్రూర్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

- ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ చేతుల మీదుగా ప్రారంభం



తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-మే 21:

బుధవారం తొర్రూర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్‌ను నూతనంగా పునరుద్ధరించి, అధునాతన సౌకర్యాలతో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్లను ప్రజల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం మా లక్ష్యం. ప్రతి పౌరుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చినపుడు సౌకర్యవంతంగా ఫిర్యాదు చేయగలిగే విధంగా మేము చర్యలు తీసుకుంటున్నాం" అని అన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఆధునిక సాంకేతిక పరికరాలు, వేటింగ్ హాల్లు, మహిళల కోసం ప్రత్యేక కౌంటర్లు, సీసీ కెమెరాలు, తాగునీరు, స్వచ్ఛమైన వాతావరణం వంటి సౌకర్యాలను మిగతా 2లో..






# పార్టీ కోసం పనిచేసిన వారికే పదవులు

(మొదటిపేజీ తరువాయి..)

నిరుపేదల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో చేస్తుందని ఇలాంటి ప్రజా సంక్షేమం కోరే పార్టీలో పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి పదవులు దక్కుతాయని తెలిపారు. టిపిసిసి ఆదేశాల మేరకు పరిశీలకులు సంజయ్ ముదిరాజ్, గౌరీ సతీష్ లు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ పదవులు ఆశించే ప్రతి ఒక్కరు ఒక్కొక్కరుగా దరఖాస్తు చేసుకుంటే పార్టీకి సులభతరం అవుతుందని గ్రామ అధ్యక్షుడు, మండలాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షులకు సంబంధించి పదవుల ఆశించే వారందరూ గ్రామస్థాయిలోనే పూర్తిస్థాయి సమన్వయంతో పేర్లను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని.. ఆర్టిసి బస్సులో మహిళల ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్తు, 500కే వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమి లేని నిరుపేదలకు 12వేల రూపాయల పంపిణీ పథకం, రైతు భరోసా, రాష్ట్రానికే తలమానికంగా చెప్పుకునే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం, మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఏర్పాటుచేసే సోలార్ ప్లాంట్లు, మహిళా సంఘాల బలోపేతం కోసం చేసే ఆర్టీసీ బస్సులో కొనుగోలు, ఈ విధంగా మహిళా అభ్యున్నతి కోసం 10లక్షల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత పదేళ్ల కాలంలో పార్టీ చేసిందేమీ లేదని, ప్యాకేజీ నెంబర్ 27, బీమా ఫేస్ 1 ఫేస్ 2, గుడిపల్లి రిజర్వాయర్, కల్వకుర్తి ఎత్తిపోతల లాంటి అనేక ప్రాజెక్టుల నిర్మాణంలో డాక్టర్ చిన్నారెడ్డి పాత్ర ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులకు అక్కడక్కడ చిన్నచిన్న బొక్కలు పెట్టి తామే వనపర్తి నియోజకవర్గానికి సాగునీరందించామని గొప్పలు చెప్పడం హాస్యాస్పదమన్నారు. మార్చ్ 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తికి వచ్చిన సందర్భంలో 1000 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని 500 పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్, 100 కోట్లతో రోడ్ల నిర్మాణం 50 కోట్లతో గ్రామీణ రోడ్ల నిర్మాణం, వసతి గృహాల నిర్మాణం లాంటి మరెన్నో పథకాలకు శంకుస్థాపనలు చేసుకున్న అభివృద్ధి జరగలేదంటూ సోషల్ మీడియా వేదికగా నిస్సిగ్గుగా ప్రచారం చేయడం వారికే సాధ్యమవుతుందని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని వేరే వారికి అవకాశం ఇస్తే కాళ్లలో కట్టే పెట్టి అభివృద్ధికి ఆటంకాలుగా మారతారని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కొత్త పాత భేదం లేకుండా ఎలాంటి బేశజాలు లేకుండా ప్రతి ఒక్కరు పని చేద్దామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఏఐపిసీ ఆదిత్య రెడ్డి, టిపిసిసి పరిశీలకులు సంజీవ్ ముదిరాజ్, గౌరీ సతీష్, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పిసిసి డెలిగేట్ శంకర్ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, ప్రభుత్వ ప్లీడరు కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటిసిలు, సింగిల్ అధ్యక్షులు , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల అధ్యక్షులు, సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దలు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# ఆధునాతన సౌకర్యాలతో తొర్రూర్ పోలీస్ స్టేషన్ ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి..)

ఏర్పాటు చేశారు. ఈ పునరుద్ధరణతో పోలీసులు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలుగుతారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలతో సంబంధాలను మెరుగుపర్చేందుకు, పోలీస్ వ్యవస్థపై విశ్వాసాన్ని పెంచేందుకు ఇలాంటి అడుగులు కీలకమవుతాయని జిల్లా పోలీస్ అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కూడా పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ నూతన మార్పులతో తాము మరింత సురక్షితంగా భావిస్తున్నామన్నారు.




## మతిభ్రమించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

(మొదటిపేజీ తరువాయి..)

డాక్టర్ రాజేందర్‌రెడ్డి, ఝాన్సీరెడ్డి దంపతుల సహకారంతోనే కొనసాగిందని, ఆయన బరిలో ఉన్న ప్రతి ఎన్నికల్లో వారు ఆర్థిక సహాయం చేసిన మాట విస్మరించరానిదన్నారు. ఝాన్సీ రెడ్డి దంపతుల సహాయం పొంది వారిపైనే విషం చిమ్మడం సిగ్గుచేటన్నారు. డబ్బులు తీసుకున్నది నిజం కాదని దయాకర్ రావు నిరూపించగలడా అని ప్రశ్నించారు. సహాయం పొందినప్పుడు గుర్తుకురాని పౌరసత్వ విషయం ఇప్పుడు ఎందుకు లేవనెత్తుతున్నాడని ప్రశ్నించారు. పాలకుర్తి అభివృద్ధి ధ్యేయంగా చర్లపాలెం కోడలుగా ఝాన్సీ రెడ్డి రాజకీయాల్లోకి అడుగు పెట్టారని, నిస్వార్థంగా సేవ చేస్తున్నారని తెలిపారు. పౌరసత్వాన్ని అడ్డుకున్న వారసత్వాన్ని ముందుకు తెచ్చి ఎర్రబెల్లికి ఓటమి రుచి చూపించారని తెలిపారు. నీతి నిజాయితీతో రాజకీయాలు చేస్తున్న ఝాన్సీ రెడ్డికి.. అవినీతి సామ్రాట్ దయాకర్ రావుకు స్పష్టమైన తేడా ఉందన్నారు. రాజకీయాల్లోకి రాకముందు ఆయన ఆస్తులు.. ఇప్పుడున్న ఆస్తులు ఎంతో ప్రజలకు తెలుసునని, గుర్తూరు గ్రామంలో 100 ఎకరాలు ఏ కష్టార్జితంతో సంపాదించావని దుయ్యబట్టారు. మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పేరుతో అవినీతికి తెరతీశాడని,కుట్టు మిషన్ల శిక్షణ పేరుతో శ్రీనిధి సంస్థ నుంచి కోట్లు దండుకున్నాడని విమర్శించారు. 15ఏళ్లుగా దయాకర్ రావు చేసిన అభివృద్ధిపై ప్రజలకు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎర్రబెల్లి అవినీతి బాగోతం బయటపెట్టి జైలుకు పంపించే వరకు ఊరుకునేది లేదన్నారు. ఆయన నాయకత్వంలో ఎవరు ఎదగవద్దని, సామాన్య కార్యకర్తలను తొక్కిపడేశాడని ఆరోపించారు.ఎర్రబెల్లి ఆదేశాలతో బీఆర్ఎస్ నాయకులు ఝాన్సీ రెడ్డి పై కారు కూతలు కూస్తున్నారని, ఆమె గురించి విమర్శించే అర్హత వారికి లేదన్నారు. అడ్డగోలుగా ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ రాయపర్తి మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, మాజీ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మహిళా బ్లాక్ అధ్యక్షరాలు పింగిలి ఉష మహిళా మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోత్ రవి నాయక్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకట చారి, కాంగ్రెస్ నాయకులు మేకల కుమార్, గుండాల నర్సయ్య, మెరుగు మల్లేశం గౌడ్, వెన్నెం సోమిరెడ్డి, అలువాల సోమయ్య, గూడెల్లి రామచంద్రయ్య, సహదేవ్, యనమల శ్రీనివాస్, దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, ప్రవీణ్ యాదవ్, మహేష్ యాదవ్, దొంగరి రేవతి, వెలుగు మహేశ్వరి, ఉపేంద్ర, రాణి, అనిత, రమేష్, మేఘ్యు నాయక్, గోపి నాయక్,గిరిధర్, అభిరామ్, పరశురాములు, నడిగడ్డ మధు, ప్రవీణ్ నాయక్, సురేందర్ పాల్గొన్నారు.

## తెలంగాణలో ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర

- బిజెపి, బిఆర్ఎస్, టిడిపి ఏకమయ్యాయి
- ఎంపి మల్లు రవి సంచలన ఆరోపణలు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 21:

తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు చేస్తున్నారని ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొందరు పనిగట్టుకుని ఇదే పనిలో ఉన్నారని మండిపడ్డారు. బీజేపీతో కలిసి బీఆర్ఎస్ ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ కలిసి తెలంగాణలో పోటీ చేయబోతున్నాయని బాంబు పేల్చారు. ముగ్గురు కలిసి ఎన్ని కుట్రలు చేసినా ప్రజా ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తుందన్నారు. కెసిఆర్ కు కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన నోటీసులకు కాంగ్రెస్ ప్రభుత్వానికి సంబంధం లేదని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చట్టానికి అతీతులా? ఎంతో మంది మాజీ ముఖ్యమంత్రులు జైలుకి వెళ్ళారు అని అన్నారు. బిహార్ లో లాలు ప్రసాద్ యాదవ్ జైలుకు వెళ్లలేదా? కేసీఆర్, హరీష్, ఈటెల కమిషన్ ముందు హాజరు కావాలన్నారు. నోటీసులు అందకపోవడం మనం ఏమైనా అమెరికాలో ఉన్నామా? విద్యుత్ కమిషన్ విషయంలో కెసిఆర్ తప్పు చేశారు. ఇప్పుడైనా కాళేశ్వరం కమిషన్ కు సహకరించాలని మల్లు రవి సూచించారు.

# రోడ్ల విస్తరణకు నోటీసులు జారీ చేసి భవనాల కూల్చివేతను వేగవంతం చేయండి





## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

జిల్లాలో రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన ఛాంబర్ లో వనపర్తి పట్టణం నుండి వెళ్ళే పాన్గల్, కొత్తకోట, పెబ్బేరు రోడ్డు విస్తరణ పై అటవీ శాఖ, రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న షాపింగ్ యజమానులు, ఇళ్ల యజమానులకు నోటీస్ లు జారీ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. నోటీస్ లు జారీ చేసిన వారికి ఖాళీ చేసేందుకు కొంత సమయం ఇచ్చి భవనాల కూల్చివేతలు ప్రారంభించాలని సూచించారు. రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అటవీ శాఖకు సంబంధించిన పెబ్బేరు రోడ్డు, ఈకో పార్కు, ఔటర్ రింగ్ రోడ్డు, స్పోర్ట్స్ స్కూల్ కు సంబంధించిన అటవీ భూముల విషయంలో అటవీ శాఖ అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో డి.ఎఫ్ ఒ ప్రసాద్ రెడ్డి, ఆర్.ఎఫ్. ఒ అరవింద్ రెడ్డి, ఆర్డీఓ సుబ్రమణ్యం, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, వెంకటేశ్వర్లు, రోడ్లు భవనాల శాఖ, మున్సిపల్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దాం

## -వర్ధంతి వేడుకలో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దామని ఎమ్మెల్యే మేఘారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆ తర్వాత క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం ప్రాణాలు అర్పించిన మహా నేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పిసిసి డెలిగేట్ శంకర్ ప్రసాద్, దిశా కమిటీ మెంబర్ ధనలక్ష్మి నాయకులు లక్కాకుల సతీష్ కుమార్, బ్రహ్మం చారి, యాపర్ల రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కోట మైసమ్మ వేడుకకు రావుల ఆర్థిక సాయం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన కోట మైసమ్మ దేవత వేడుకకు మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర రెడ్డి పదివేల ఆర్థిక సాయం అందజేశారు. పట్టణానికి చెందిన తోపుడు బండ్ల సంఘం నాయకులు అమ్మవారి వేడుకకు ఆర్థిక సాయం చేయాలని రావులను కోరిన వెంటనే జిల్లా మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ తిరుమల్ ల ద్వారా నగదును పంపి వారికి అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారి వేడుకకు రావుల చేసిన ఆర్థిక సహాయానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తోపుడుబండ్ల సంఘం అధ్యక్షులు రాములు సభ్యులు నగేష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేముల మారయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు బి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మారయ్యకు అభినందనలు తెలియజేస్తూ సుఖ సంతోషాలతో నిండిన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.

# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి





## -హిందూ, ముస్లిం పెద్దలకు సూచించిన ఎస్పి రావుల గిరిధర్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే వనపర్తి జిల్లాలో జరుపుకుని బక్రీద్, హనుమాన్ జయంతి పండుగలను సోదర భావంతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సూచించారు. జూన్ 7న జరగబోయే బక్రీద్, హనుమాన్ జయంతి పండగల సందర్భంగా బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో హిందూ సంఘాలు, ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశం ఏర్పాటు చేసి హితబోధ చేశారు. సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశువుల అక్రమ రవాణా కట్టడికి జిల్లా పరిధిలో పశుసంవర్ధక శాఖ సిబ్బందితో మూడు చెక్పోస్టులు ఏర్పాటు చేసి పశువులను రవాణా చేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు ఉంటేనే అనుమతించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా పశువుల అక్రమ రవాణా జరిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో ఏ చిన్న సంఘటన జరిగినా ఎడిటింగ్ చేసి ప్రజల ఐక్యతకు సామరస్యానికి భంగం కలిగించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచి తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు డిసిఆర్బి డిఎస్పి ఉమామహేశ్వర రావు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు సిఐ కృష్ణయ్య సిఐ నరేష్ మీరజ్ వెటర్నరీ డాక్టర్ మల్లేష్ యాదవ్ వివిధ గోశాల నిర్వాహకులు మత పెద్దలు హిందూ సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

# శాస్త్రవేత్తగా ఎంపికైన డాక్టర్ శ్రీలేఖకు రాచాల ఘన సన్మానం

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ (ICAR) శాస్త్రవేత్తగా ఎంపికైన డాక్టర్ కలాల్ శ్రీలేఖను బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. బుదవారం మహబూబ్ నగర్ పట్టణంలోని ఆమె నివాసానికి వెళ్ళి శాలువాతో సన్మానించి, పూలబొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ శ్రీలేఖ చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిందని, కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగా ఉన్నా పట్టుదలతో చదివి నేడు శాస్త్రవేత్తగా ఎంపిక కావడం ఉమ్మడి పాలమూరు జిల్లాకే గర్వకారణమని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీలో డిగ్రీ పూర్తి చేసుకుని, అదే యూనివర్సిటీలో పీజీలో గోల్డ్ మెడల్ సాధించిందని, ధార్వాడ్ యూనివర్సిటీలో ఫుడ్ సైన్స్ న్యూట్రీషియన్లో పి హెచ్ డి పూర్తిచేసి గోల్డ్ మెడల్ సాధించి చదువుపై ఉన్న మక్కువను చాటిందన్నారు. శ్రీలేఖ ఎంతో మంది యువతకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. భవిష్యత్తులో ఆమె మరింత ఉన్నత శిఖరాలకు చేరుకుని జిల్లాతో పాటు రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు దేవర శివ, భరత్, నాగరాజు, విష్ణు గౌడ్, నరేందర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే సర్వతో ముఖాభివృద్ధి

## -ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు, గ్రామీణ ప్రాంతాలు సైతం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తున్నాయని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని మారుమూల ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాలకు సైతం ప్రభుత్వ పథకాలు గడపగడపకు చేరుతున్నాయని చెప్పారు. అలాగే ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయబడిందన్నారు.

పల్లె ప్రాంతాల్లోని నిరుపేదలు సైతం ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు సైతం తినే సన్న బియ్యం భోజనాన్ని ప్రతి ఇంట్లో తింటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకం నిజమైన లబ్ధిదారులకు అందుతుందని మరో మూడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వ పాలననే కొనసాగుతుందనీ రానున్న లోకల్ బాడీ ఎన్నికలలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెపిలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన 503 మంది ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు ఒక కోటి 26 లక్షల 26,000 విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

అదేవిధంగా 201 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు సంబంధించి రెండు కోట్ల 12 లక్షల 2316 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, పీసీసీ డెలిగేట్ శంకర్ ప్రసాద్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్లు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆయా మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు డైరెక్టర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, వనపర్తి మా మున్సిపల్ మార్చి వైస్ చైర్మన్, పట్టణ మాజీ కౌన్సిలర్లు, యువకులు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక వేగవంతం చేయాలి

## -జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టర్ తన ఛాంబర్ లో రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం కింద నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు వనపర్తి జిల్లాకు మొత్తం 126.34 కోట్లు సబ్సిడీ రూపంలో మంజూరు కాగా 28110 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో వనపర్తి నియోజక వర్గానికి రూ. 72.03 కోట్లు మంజూరు కాగా 15388 దరఖాస్తులు వచ్చాయి. మక్తల్ నియోజవర్గానికి సంబంధించి 14.00 కోట్లు మంజూరు కాగా 3114 దరఖాస్తులు రావడం జరిగింది. దేవరకద్ర నియోజకవర్గంలో 4334 మంది దరఖాస్తులు చేసుకోగా 9.24 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. కొల్లాపూర్ నియోజకవర్గానికి రూ. 22.19 కోట్లు మంజూరు చేయగా 5274 దరఖాస్తులు వచ్చాయి. ఎస్సీ, ఎస్టీ, బి.సి., మైనారిటీ శాఖలకు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా తనిఖీ చేసి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక మే చివర నాటికి పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పిడి డిఆర్డిఓ ఉమాదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, మైనార్టీ కార్పొరేషన్ అధికారి అఫ్జలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ కలలను సాకారం చేయాలి: రంగు మురళి గౌడ్

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 21

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులు గౌడ్ మాట్లాడుతూ, ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి, యువతను సాంకేతిక రంగం వైపు మళ్లించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాలను అందిపుచ్చుకొని, ఆ దిశగా అడుగులు వేయాలని వారు యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్, పట్టణ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ జాను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెరుకు సత్యం, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, మండల సీనియర్ నాయకులు డాక్టర్ సంకెపల్లి రవీందర్ రెడ్డి, దుంపల ఉప్పలయ్య, లింగమూర్తి, బానోత్ వెంకన్న, కనుకుంట్ల నరేష్, చిలుక సంపత్, ముసుకు శోభన్, జాటోత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ దేవాలయాల పునరుద్ధరణకు రాణి అహల్య భాయ్ హెూల్కర్ కృషి మరవలేనిది



## -బిజెపి రాష్ట్ర నాయకురాలు నాగపరిమల

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

హిందూ దేవాలయాల పునరుద్ధరణకు మరాఠా యోధురాలు రాణి అహల్య భాయ్ హెూల్కర్ కృషి మరువలేనిదని బిజెపి రాష్ట్ర నాయకురాలు నాగపరిమల అన్నారు. బుధవారం ఆమె 300 జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షులు నారాయణ ఆధ్వర్యంలో ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై లోకమాత అహల్య భాయ్ హెూల్కర్ ధైర్య సాహసాలను తేల్చి చెప్పారు. మరాఠా రాజ వంశానికి చెందిన రాణి అహల్య భాయ్ తన పదవ ఏటా మరాఠాడ సర్దార్లలో ప్రముఖుడైన మల్కర్ రావు హెూల్కర్ కుమారుడు ఖండేరావు హెూల్కర్ తో వివాహం జరిగిన కొంత కాలానికి భర్త యుద్ధంలో మృతి చెందడంతో సతీసహగమనానికి సిద్ధమైన అహల్యబాయిని మామ మల్కర్ రావు అడ్డుకొని యుద్ధ విద్య రాజనీతి పరిపాలనలో శిక్షణ ఇచ్చిన తదనంతరం కొంతకాలానికి మామ మల్కన్ రావు ఏకైక కుమారుడు మాలోజీ మృతి చెందడంతో ఇండోర్ రాజ్య పాలన బాధ్యతలను ఆమెకు అప్పగించినట్లు వివరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయలక్ష్మి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, బండారు కుమారస్వామి జ్యోతి సుమిత్రమ్మ సీతారాములు పెద్దిరాజు మనివర్ధన్ సాగర్ బోయిళ్ళ రాము కదిరే రాము అశ్విని రాధ వారణాసి కల్పన ఎండి ఖలీల్ రాఘవేందర్ గౌడ్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో తడిసిన ధాన్యం

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మే 21



అకాల వర్షంతో వ ం ం డ ల ం లో ని మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం కురిసిన వర్షానికి కోనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. వర్షం నీటితో ధాన్యం కండ్ల ఎదుట వరదల్లో కొట్టుకుపోతుంటే రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సరిపడ టార్పాలిన్లు లేక అకాల వర్షానికి మండలంలోని చాలా గ్రామాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడిసింది. కొనుగోలు కేంద్రాల్లో కాంట వేసిన ధాన్యానికి లారీలు రాకపోవడంతో ధాన్యం నిల్వలు పేరుకుపోయాయి. అకాల వర్షంతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం ఎలాంటి కిరికిరిలు లేకుండా కొనుగోలు చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, లారీలు పంపించి వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.